

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 277 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 18-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## ప్రత్యామ్నాయ పంటలకు రైతుల్ని సిద్ధం చేద్దాం: రేవంత్

**- ప్రభుత్వమే సేకరిస్తుందన్న భరోసా కల్పిద్దాం.. మంత్రివర్గ భేటీలో సీఎం**



**హైదరాబాద్, జులై 17 (వన్‌నేషన్):** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా, అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశంగా చర్చించారు. రైతులు వరి నార్లు బతికించుకోవడానికి కొన్ని చోట్ల ఎకరానికి రూ.50 వేల చొప్పున ఖర్చు చేస్తున్నారని, వరుణుడు కరుణించని పక్షంలో ఆ మొత్తం వృధా అయ్యే పరిస్థితి కనిపిస్తోందని పలువురు మంత్రులు సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు మళ్లించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం వచ్చింది. మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు సమాయత్తం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశాల ద్వారా, వీడియోల రూపంలో రైతుల్ని చైతన్య పరచాలని సూచించారు. వాస్తవానికి తెలంగాణ నేల.. వైవిధ్యభరితమైన పంటలకు నిలయమని, వరి, పత్తి విస్తీర్ణం పెరిగాకే పరిస్థితి మారిందన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ముఖ్యంగా ఈ రెండు పంటలను మద్దతు ధరకు సివిల్ సప్లయ్స్, సీసీఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు సేకరించడం ప్రారంభించాకే ధర గ్యారెంటీ దొరికి.. వాటి విస్తీర్ణమూ పెరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలు, నూనెగింజల పంటలనూ ప్రభుత్వం సేకరిస్తుందన్న భరోసా రైతుల్లో కల్పించాలని మంత్రులకు సీఎం సూచించారు. నూనెగింజల పంటల సేకరణకు కేంద్ర ప్రభుత్వమూ సానుకూలంగా ఉందన్నారు. రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు సమాయత్తం చేయండం ఇబ్బందే అయినా.. వారు నష్టపోకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత అని అన్నట్లు సమాచారం.

## నీట్ యూజీ ఫలితాల్లో 'రెసోనెన్స్' జయకేతనం





**హైదరాబాద్, జులై 17 (వన్‌నేషన్):** నీట్ 2026 ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. జాతీయ స్థాయిలో 4, 68 అత్యున్నత ర్యాంకులు సాధించడమే కాకుండా హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి 250 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు దక్కించుకునే దిశగా నిలిచారు. ఈ మేరకు మాదాపూర్ లో గల ఆశ్రయ కన్వెన్షన్లో ఈ విజయాన్ని సెలబ్రెట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నీట్ 2026లో మా విద్యార్థులు కనబరిచిన అసాధారణ ప్రతిభ, వారి అంకితభావానికి, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్‌కు నిదర్శనమన్నారు. 4, 68 వంటి టాప్ ర్యాంకులు సాధించడంతో పాటు మా హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి 250 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉండటం రెసోనెన్స్ కుటుంబానికి గర్వకారణం అన్నారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, అకడమిక్ బృందాలకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్లు 3లో

## ఈశ్వరమ్మ యాదవ్‌కు క్షమాపణ చెప్పాలి

**- బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ - శివ చరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి తక్షణమే బహిష్కరించాలని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి మెమోరండం సమర్పించిన బేరి రామచందర్ యాదవ్**





బి.సి.కులాల - బి.సి. సంఘాల ఐక్యవేదిక
తెలంగాణ రాష్ట్రము

తేది. 13/07/2026
Hyderabad-19.

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 17 (వన్ నేషన్):** తెలంగాణా రాష్ట్ర యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి దేవస్థాన బోర్డు మెంబెర్ గా బీసీ వర్గం నుండి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ కీఒక చిన్న పదవి వచ్చిన కారణంగా అగ్ర వర్ణాలకు చెందిన నాయకులు అక్కసు తట్టుకోలేక ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈ వ్యాఖ్యలను వెంటనే ఖండించి శివచరణ్ రెడ్డి పార్టీ నుండి బహిష్కరించాలని ఈశ్వరమ్మ యాదవ్ కు క్షమాపణ చెప్పాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర యాదవుల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా దుర్భషాలాడుతూ మాట్లాడిన ఆయన తీరుకు నిరసన తెలుపుతూ బేరి రామచందర్ యాదవ్ మిత్రబృందం కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం సమర్పించారు. బేరి తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ 3లో

## జగ్గారెడ్డి ప్రెస్‌మీట్



**హైదరాబాద్, జులై 17 (వన్‌నేషన్):** కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే. తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపీ స్థానాలు, డీలిమిటేషన్ జరిగితే 20 ఎంపీ స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఎంపీల ఎన్నికలపై ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ, ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు సీనియర్ నేతలు ఎంపీల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించాను. ఈ ప్రతిపాదనను ఏఐసీసీ ఇన్‌చార్జ్ నటరాజన్ సమక్షంలో పంచుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఈ లక్ష్యంతో పనిచేయాలి. రాష్ట్రంలో నెలకొన్న రెండు కీలక వివాదాలపై నివేదికను త్వరగా సమర్పించాలని ఇన్‌చార్జ్ ఆదేశించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నివేదికలను ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేసి సమర్పిస్తాను

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

### మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించిన

# ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి



**కూకట్‌పల్లి (ప్రతినిధి, జులై 17 (వన్‌నేషన్):** మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై

# అవగాహన సదస్సు పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**శేరిలింగంపల్లి (ప్రతినిధి, జులై 17 (వన్ నేషన్):** శుక్రవారం ఉదయం 10.00 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో ఉన్న ఎంఎస్ కన్వెన్షన్ హాల్‌లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి బీఎల్ఏ పూర్తి అవగాహనతో పనిచేయాలని, ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల హక్కులను పరిరక్షించడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో బలోపేతంగా పనిచేయాలని, ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గులాబీ జెండా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రెపరెపలాడడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగారావు, బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఏరియా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ భూముల వివాదంపై అధికారులతో మాట్లాడిన బండి రమేష్



**కూకట్‌పల్లి (ప్రతినిధి, జులై 17 (వన్‌నేషన్):** దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి అభ్యర్థించారు. శుక్రవారం మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు, పలువురు స్థానిక రాజకీయ నాయకులు ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరెక్షన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు.మీరు కల్పించుకొని న్యాయం చేయాలి రమేష్ కి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు. బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్ , వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,ఖలీమ్ ఖాన్,ఫాల్గుణ రావు, చంద్రరావు,వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్, మల్లికార్జున్,వాణి, కనకమ్మ వజ్రం , భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

### నవోదయ కోచింగ్ సెంటర్ల యాజమాన్యంపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- యు ఎస్ ఎఫ్ ఐ , బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి, యువజన సమైక్య, వైయస్సార్సీయు

-చైల్డ్ రైట్స్ కమిషన్ ఆదేశించిన ఆదేశాలను అమలు చేయాలి -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, విద్యాశాఖ అధికారులు స్పందించాలి



**ఎమ్మిగనూరు, జులై 17 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు పట్టణంలోని నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ విద్యార్థి యువజన సమాఖ్య, వైయస్సార్ ఎస్ యు నాయకులు శేఖర్ నాయుడు, ఉదయ్, సోమశేఖర్ స్థానిక సోమప్ప సర్కిల్ నందు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు , ఈ సందర్భంగా వారు ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ నవోదయ కోచింగ్ సెంటర్లో విద్యార్థుల మానసిక ఒత్తిడికి లోను చేస్తున్నారని బాలల హక్కులను పరిరక్షించాలని జూన్ 1వ తేదీన చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్మన్ ఏవీఎస్ సూర్యనారాయణ రావు కి స్వయంగా కలిసి వినతిపత్రం అందించడం జరిగింది చైల్డ్ రైట్స్ కమిషన్ స్పందిస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీ కి, విద్యాశాఖ కమిషనర్ కి, నవోదయ విద్యాలయాల డిప్యూటీ కమీషనర్ కి నోటీసులు జారీ చేస్తూ బాలల హక్కులను పరిరక్షించాలని వివిధ రకాల దర్యాప్తు లను నిర్వహించి తక్షణమే కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని గత 15 రోజుల క్రితం కూడా గురు నవోదయ కోచింగ్ సెంటర్ నందు నిశాంత్ అనే విద్యార్థి కోచింగ్ సెంటర్లో మానసిక ఒత్తిడి భరించలేక మూడంతస్తుల భవనం నుండి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని అదృష్టవశాత్తు ఆ విద్యార్థి గాయాలపాలై ప్రాణాలతో బయట పడడం జరిగిందని , నిశాంత్ అనే విద్యార్థి గాయాలపాలై హాస్పిటల్లో ఉండగా ఆ విద్యార్థికి గురు కోచింగ్ సెంటర్ యాజమాన్యం కేవలం 1 లక్ష 35వేల రూపాయలు ఇచ్చుకొని విద్యార్థికి నాణ్యమైన వైద్యం అందించకుండా చేతులు దులుపుకోవడం ఎంతవరకు న్యాయమని విద్యార్థుల ప్రాణాలను డబ్బులతో లెక్కపెడుతూ వారి ప్రాణాలు తీస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్ల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని, ప్రభుత్వ అధికారులు విచారణ కమిటీ ఆదేశాలు వచ్చిన వెంటనే విచారణ చేసి నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేసి ఉండి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని చైల్డ్ కమిషన్ చైర్మన్ ఇచ్చిన ఆదేశాలు ఇప్పటికైనా పాటించి కోచింగ్ సెంటర్ల పైన చర్యలు తీసుకోవాలని, మరియు సమస్యను ప్రశ్నించిన విద్యార్థి నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వాడు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సందీప్ ,షఫీ , ప్రేమ్ కుమార్, రాజు , నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎఫ్-లైన్స్, పీజీఆర్ఎస్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్



**ఎమ్మిగనూరు, జులై 17 (వన్‌నేషన్):** ఎఫ్-లైన్స్, పీజీఆర్ఎస్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలిఅని డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ , మండల సర్వేయర్లు మరియు గ్రామ సర్వేయర్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ (PGRS) ద్వారా అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా సకాలంలో డిస్పోజ్ చేయాలని అధికా రులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసు కోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్-లైన్ (F-Line) సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, ప్రామాణిక విధానాలు (Standard Operating Procedures) ప్రకారం నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి విధానపరమైన లోపాలు (Procedural Lapses) జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, పారదర్శకంగా, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్లకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి సర్వేయర్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ రాజు, మండల సర్వేయరు,గ్రామ సర్వేయర్ పాల్గొన్నారు

# ఈశ్వరమ్మ యాదవ్‌కు క్షమాపణ చెప్పాలి

(1వ పేజీ తరువాయి)

ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పులి రాజేందర్, నోముల ప్రవీణ్ కుమార్, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, ఉప్పల్ అధ్యక్షులు ఎం.వి.ఎస్ నాయక్, అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, బీ హెచ్ ఈ ఎల్ కీర్తి కుమార్, బిసి కుల సంఘాల ఐక్యవేదిక యువజన అధ్యక్షులు కొంటు సుమన్ , సిద్ధార్థ ముదిరాజ్, శీను పటేల్, అనేకమంది బీసీ నాయకులు కార్యకర్తలు దీని పై తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని, ఈ సంఘటనను ఖండించాలని, శివచరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించి, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు. లేకపోతే తెలంగాణా రాష్ట్ర యాదవుల ఆగ్రహానికి గురి కావాల్సిందే అని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మల్కాజ్ గిరి కాంటెస్ట్ ఎమ్మెల్యే మండలి రాధాకృష్ణ యాదవ్, రాయదుర్గం యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్ నాగపురి అశోక్ యాదవ్, వంగూరి సందీప్ యాదవ్, గౌడ సంఘం రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సాయిలు, పద్మశాలి రమేష్, రజక సంఘం కిషోర్, జాతీయ భవన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, తదితర యాదవ్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బోనాలు -- చేతివృత్తుల మేళా 2026లో

# మెదక్ వంటకాల ఘుమఘుమలు

**- బాపన్నపేటకు చెందిన వెంకట లక్ష్మి ఫుడ్ స్టాల్‌కు సందర్శకుల విశేష ఆదరణ - ఇంటి వంటల రుచిని తలపించే ప్రత్యేక వంటకాలతో ఆకట్టుకుంటున్న మహిళా పారిశ్రామికవేత్త**



హైదరాబాద్, జూలై 17 (వన్ నేషన్): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన "బోనాలు -- చేతివృత్తుల మేళా 2026" సందర్శకులతో సందడిగా కొనసాగుతోంది. పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మేళాలో బీసీ చేతివృత్తిదారులు తయారు చేసిన హస్తకళా వస్తువులు, దుస్తులు, గృహోపకరణాలు, ఇంట్లో తయారు చేసిన స్వీట్లు, సంప్రదాయ ఆహార పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఈ ప్రదర్శనలో మెదక్ జిల్లా బాపన్నపేట గ్రామానికి చెందిన వెంకట లక్ష్మి నిర్వహిస్తున్న ఫుడ్ స్టాల్ సందర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. గ్రామీణ సంప్రదాయ రుచులను నగరవాసులకు పరిచయం చేస్తూ ఆమె అందిస్తున్న వంటకాలు ఫుడ్ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో సిద్ధం చేసిన ఈ స్టాల్‌లో ప్రత్యేకంగా మటన్ కూర, నాటుకోడి కూర, ఫిష్ ఫ్రై, చికెన్ బిర్యానీ వంటి వంటకాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇంట్లో తయారు చేసినట్టే స్వచ్ఛమైన పదార్థాలతో, సంప్రదాయ పద్ధతిలో వండిన ఈ వంటలు రుచి, నాణ్యత, మసాలా సమతుల్యతతో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. వెంకట లక్ష్మి మాట్లాడుతూ, "ఇంటి వంట రుచిని అందరికీ అందించాలనే ఉద్దేశంతో ఈ వంటకాలను సిద్ధం చేస్తున్నాం. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రతి ఒక్కరూ ఒకసారి వచ్చి మా ప్రత్యేక వంటకాలను రుచి చూడాలి" అని ఆహ్వానించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ ప్రదర్శనలు, చేతివృత్తుల మేళాలు, సాంస్కృతిక ఉత్సవాల్లో తాను తన బృందంతో పాల్గొంటూ సంప్రదాయ ఆహార సంస్కృతిని ప్రజలకు పరిచయం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు ఆమె స్టాల్‌ను సందర్శిస్తూ రుచికరమైన వంటకాలను ఆస్వాదిస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, యువత, ఆహార ప్రియులు ఆమె తయారు చేసిన వంటకాలను ఆస్వాదిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. సంప్రదాయ రుచి... ఇంటి వంటల స్వచ్ఛత... మెదక్ మట్టి సువాసన... ఇవన్నీ ఒక్కచోట ఆస్వాదించాలంటే బోనాలు -- చేతివృత్తుల మేళాలోని వెంకట లక్ష్మి ఫుడ్ స్టాల్‌ను తప్పక సందర్శించాలని సందర్శకులు సూచిస్తున్నారు.

# బీఎల్‌ఏలకు ఎస్‌ఐఆర్‌పై అవగాహన సమావేశం



నందవరం జులై 17 ఎన్ బాలకృష్ణ (వన్ నేషన్): నందవరం మండల బీఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహన సమావేశం నిర్వహించిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నందవరం మండల బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) కోసం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (Special Intensive Revision) కార్యక్రమానికి సంబంధించిన ఎన్నికల సంఘం గడువు పొడిగింపు, ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల ధృవీకరణ తదితర అంశాలపై బీఎల్ఏలకు సమగ్రంగా అవగాహన కల్పించారు.

అలాగే My Vote My Booth యాప్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ నిర్వహించి, ఓటర్ల వివరాల నమోదు, జాబితా పరిశీలన, ఇంటింటి సర్వే సమాచారాన్ని నమోదు చేసే విధానం, లోపాలను గుర్తించి సరిచేసే ప్రక్రియపై వివరించారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఏ తమ బూత్ పరిధిలోని ప్రతి ఓటరును సంప్రదించి ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, ఓటర్ల హక్కుల సంరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చిన ఆయన, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నందవరం మండల పార్టీ నాయకులు, బీఎల్ఏలు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గంగారం బస్తీ దావకానను తనిఖీ చేసిన జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 17 (వన్ నేషన్): ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని,అందులో బస్తీ దవాఖానాలు అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాల్లో ఒకటని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం మదీనాగూడ డివిజన్ పరిధిలోని గంగారం గ్రామంలోని బస్తీ దవాఖానాను స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని పేద,మధ్యతరగతి ప్రజలకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యం అని,ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడం ప్రభుత్వ బాధ్యతగా ముందుకు సాగుతున్నామని,ఆ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు వారి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలను అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తోందని,ప్రజల ఆరోగ్యమే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మిగనూరు నివాసి ప్రొఫెసర్ దేవప్రసాదరాజుకు రామన్ పురస్కారం

### -ఫిజిక్స్ బోధన, పరిశోధన కృషికి విశేష గుర్తింపు



ఎమ్మిగనూరు, జులై 17 (వన్ నేషన్): ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు రామన్ రీసెర్చ్ ఫౌండేషన్ నుంచి డాక్టర్ సి.వి. రామన్ పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పుర ప్రముఖులు ఆయన్ను అభినందించారు. తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వెల్‌టెక్ ఫౌండేషన్ ప్లాటినం జూబ్లీ సైన్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. భౌతిక శాస్త్ర బోధన, పరిశోధన రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ప్రొఫెసర్ దేవప్రసాదరాజు ఇప్పటివరకు 126కు పైగా పరిశోధన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్లలో ప్రచురించారు. ఆయన పరిశోధనల్లో 13 పీహెచ్‌డీ, ఒక పోస్ట్‌డాక్టరల్ పరిశోధకుడు పూర్తి చేశారు. అలాగే అనేక మంది ఎంఎస్సీ విద్యార్థులకు పరిశోధన మార్గదర్శకత్వం వహించారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్తగా ఆయన అనేక శాస్త్రీయ సంస్థలకు లైఫ్ మెంబర్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం పలు విశ్వవిద్యాలయాల బోర్డ్ ఆఫ్ స్టడీస్, రిసెర్చ్ కమిటీలు, అకాడెమిక్ బాడీలు వంటి వాటిలో సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దేవప్రసాదరాజును ఎస్వీయూ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి

### జెట్టి శివ ప్రసాద్ యాదవ్ BRSV నియోజకవర్గ మాజీ అధ్యక్షులు



యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 17 (వన్ నేషన్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనది అని విమర్శించారు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువత ఆశలను వమ్ము చేసింది అని ఆయన పేర్కొన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో బి ఆర్ యస్, యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన సరూర్ నగర్ వేదిక గా నిరుద్యోగ సంగ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, నిరుద్యోగ యువత భవిష్యత్తు విద్యార్థుల హక్కులు, ఉద్యోగ నియామకాల వేగవంతం, పెండింగ్ ఫీజు రియాంబర్స్మెంట్, నోటిఫికేషన్ లు విడుదల వంటి అంశాల పై ఈ సభలో ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత విద్యార్థులు బి ఆర్ యస్, శ్రేణులు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు, నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ లోని ప్రతి అంశాన్ని ప్రభుత్వం నెరవేర్చలని డిమాండ్ చేసారు, యువత భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న ఈ నిరసన కోసం గొంతు కలపాలని కోరారు.

# నీట్ యూజీ ఫలితాల్లో 'రెసోనెన్స్' జయకేతనం

కావాలనుకునే విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, క్రమబద్ధమైన అకడమిక్ ప్లానింగ్, సమగ్రమైన స్టడీ మెటీరియల్, క్రమం తప్పకుండా పరీక్షలు, ప్రతిభను విశ్లేషించడం, వ్యక్తిగత పర్యవేక్షణ అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్లు కావాలనే వారి కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు లభించాలని ఆకాంక్షించారు.

రెసోనెన్స్‌లో రెండేళ్ల రెగ్యులర్ క్లాస్‌రూమ్ విద్యార్థి హిమాన్షు కుమార్ 720 మార్కులకు 690 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచారు. జెన్-ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 111వ ర్యాంకు సాధించారు. ఇంకో రెండేళ్ల రెగ్యులర్ క్లాస్‌రూమ్ విద్యార్థి అతిపాముల భార్గవ 720 మార్కులకు 680 మార్కులతో హైదరాబాద్ టాపర్‌గా నిలిచారు. ఈయన ఓబీసీ ఎన్సీఎల్ కేటగిరీలో ఆలిండియా 68వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 268వ ర్యాంకుతో సత్తా చాటారు. ఈ ఫలితాలు నీట్లో సాధించిన అసాధారణమైన విజయానికి నిదర్శనంగా నిలిచాయి.

డాక్టర్ కావాలనే లక్ష్యానికి నమ్మకమైన మార్గం 'రెసోనెన్స్' మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి: 9959154371 / 9963980259.

# హైటెక్ హంగులతో రైల్వేస్టేషన్

**- హైటెక్‌సిటీ స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని**

హైదరాబాద్, జూలై 17 (వన్‌నేషన్): 'అమృత్ భారత్ స్టేషన్ పథకం'లో భాగంగా కేంద్రం రూ.26 కోట్లతో పునరాభివృద్ధి చేసిన హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ భవనం శుక్రవారం ప్రారంభమైంది. దీంతో పాటు దేశవ్యాప్తంగా పునరాభివృద్ధి చేసిన మరో 74 రైల్వే స్టేషన్లను పంజాబ్‌లోని జలంధర్ రైల్వేస్టేషన్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. హైటెక్‌సిటీ నూతన రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు ఏవీఎన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డీఆర్‌ఎం గోపాలకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో హైదరాబాద్ బుల్లెట్ రైల్ హబ్‌గా మారబోతోందన్నారు. గతంలో రైల్వే స్టేషన్ అంటే పాత భవనాలు, కనీస వసతులు లేని ప్రదేశాలుగా భావించేవారమని, కానీ నేడు ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతాలుగా, విమానాశ్రయాలను తలపించేలా వాటిని సుందరీకరించామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన బ్రాడ్‌గేజ్ పనులు పూర్తయితే, రైల్వే వ్యవస్థ రూపురేఖలు మారిపోతాయన్నారు. హైదరాబాద్ నుంచి ప్రస్తుతం 5 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని, భవిష్యత్తులో మూడు బుల్లెట్ రైళ్లు, మూడు హైస్పీడ్ రైళ్ల కారిడార్లు రాబోతున్నాయని చెప్పారు.

# పోచారంలో కాంగ్రెస్ శంఖారావం

## - పార్టీ బలోపేతానికి కార్యకర్త ల అంకితభావమే పునాది: కర్రె రాజేష్ - కార్యకర్తల్లో నూతనోత్సా హం నింపిన కర్రె రాజేష్

**ఘట్కేసర్ / జూలై 17 /వన్ నేషన్ :** ప్రజల సంక్షేమమే పరమావధిగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ చేర వేసే లక్ష్యంతో పోచారం 8వ డివిజన్‌లో నూతన ఉత్తేజం కనిపిస్తోంది. శుక్రవారం చౌదరిగూడ, మక్తా, ప్రతాప్ సింగారం మరియు కాచవా ణి సింగారం గ్రామాలలో నిర్వహించిన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, పార్టీ శ్రేణులలో కొత్త





ఉత్సా హాన్ని నింపాయి. ఈ కార్యక్ర మానికి మేడ్చల్ మాజీ శాస న సభ్యులు మలిపెద్ది సుధీ ర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

### కార్యకర్తలే పార్టీకి అసలైన బలం:

పోచారం 8వ డివిజన్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజే ష్ నేతృత్వంలో జరిగిన ఈ సభలో,నాయకులు కార్యక ర్తలను ఉద్దేశించి ఉద్వేగ భరితమైన ప్రసంగం చేశా రు. "కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక మాత్ర మే కాదు, అది ప్రజా సమ స్యల పరిష్కారానికి నిరంత రం పోరాడే ఒక యంత్రాం గం. సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డంలో కార్యకర్తలే కీలక భూమిక పోషించాలి. మనం ఐకమ త్యంతో, అంకిత భావంతో పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవు తుంది, తద్వారా నియోజక వర్గ అభివృద్ధి సాధ్యమవు తుంది" అని కర్రె రాజేష్ పిలుపునిచ్చారు.

### ప్రజల్లోకి కాంగ్రెస్ సైనికులు:

ఈ సందర్భంగా పార్టీ శ్రేణు లు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను కర్రే రాజేష్ ఆవిష్కరించారు. తద్వారా, పోచారం డివిజన్‌లో కాంగ్రె స్ పార్టీ గెలుపు బాటలో పయనిస్తోందనే ధీమాను నాయకులు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మరింత వేగ వంతంగా పనిచేయాలని కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఉత్సాహభరిత కార్యక్ర మంలో పోచారం డివిజన్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ , మేడ్చల్-- మల్కా జిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యద ర్శి ఇటిక్యాల కృష్ణారెడ్డి, పోచారం డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, మాజీ 2వ మాజీ ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎర్ర రాజు, మాజీ మహిళా అధ్యక్షురా లు ఎర్ర మాధవి, శ్రవణ్ కుమార్ గౌడ్ ,బద్దం నరసిం హారెడ్డి, చుంచు నర్సింహ, బండ్లగూడ నాగేష్ గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, భోజ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, ముద్దం ఈశ్వర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, కర్రె అశోక్,ముత్యం, నాగరాజు గౌడ్,బుర బుషి గౌడ్, అంజ నేయులు గౌడ్, జయలక్ష్మి, తులసి, బాలగో ని సాయి కిరణ్ గౌడ్, బాల గోని వినోద్ గౌడ్, కొత్తపల్లి సురేష్, చంద్ర కాంత్, లింగం,నాగులపల్లి శ్రీనివాస్, అరుణ్ తేజ్, బుర్ర బుషి గౌడ్ ,విజయ్ గౌడ్, నవీన్, మహేష్, రవి, రాము లు,రమేష్,బలరాజ్, శ్రావణ్ నాయక్ నత్తి కృష్ణ బైండ్ల జంగయ్య మహేష్, వంగూరి జంగయ్య, బద్దంకుమార్, సురేష్, చంద్ర మౌళి, మధు, రఘు,రాజేష్ సతీష్, వరల క్ష్మి,అనసూయ,శ్రీను ,ఐలేష్, వివిధ గ్రామాల నుండి వచ్చి న నాయకులు తదితర కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, మహిళా నాయకు లు, ప్రజా ప్రతి నిధులు,బి ఎల్ ఏ లు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గడువు కు ముందే సర్ ప్రక్రియ ను పూర్తి చేయండి

## - డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి - తమ కుటుంబ సభ్యుల సర్ ఫారాలను బిఎల్వో కు అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, జులై 17 (వన్ నేషన్):** సంగారెడ్డి పట్టణం లోని రామ్ మందిర్ లో ఏర్పాటు చేసిన సర్ క్యాంప్ లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తమ కుటుంబ సభ్యుల వివరాలతో నింపిన సర్ ఫారాలను ఆమె బిఎల్వో కు అందజేశారు. జగ్గారెడ్డి తో పాటుగా కూతురు జయా రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి ల ఫారాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియ గడువు పొడిగించినప్పటికీ , తమ వివరాలను పొందుపరచడం లో, బి ఎల్ వో లకు ఫారాలు అందించడం లో అలసత్వం



ప్రదర్శించవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు చురుకుగా పనిచేస్తున్నారని, ఈపాటికే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 60 శాతానికి పైగా ఓటర్ల నమోదు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో బిఎల్ వో గంగరాజు, వార్డ్ ఆఫీసర్ లు శ్రావణి, శ్రీనివాస్, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కౌన్సిలర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివుడు తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణం లో ని విద్యుత్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆపిల్ ఫార్మసీ నీ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్ , మెడికల్ అససియేషన్ అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత దూషణలు మాని ప్రజా సమస్యలపై మాట్లాడాలి

## - ఎమ్మిగనూరు వైఎస్ఆర్‌సీపీ పట్టణ నాయకులు

**ఎమ్మిగనూరు జూలై 17 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వారం రోజులుగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజలకు చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలకే పరిమితమవడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. తమ పార్టీ అధినేతల మెప్పు కోసం ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలు చేస్తే ప్రజలు వాటిని గమనిస్తున్నారని, అలాంటి రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ సమర్థించరని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలకు ప్రతి విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలకు స్థానం ఉండదన్నారు. వ్యక్తిగత విమర్శల సంస్కృతికి ఎవరు శ్రీకారం చుట్టారో ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాయని గుర్తు చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల కుటుంబాలకు కూడా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గారి హయాంలో సంక్షేమ పథకాల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు.

అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు ఎంత మేరకు అమలు చేశారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు ప్రభుత్వ హామీల అమలుకు ఇప్పటికీ



ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పెన్షన్ మంజూరులో కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒక కుటుంబంలో భార్య లేదా భర్త మరణిస్తే తప్ప కొత్త పెన్షన్ మంజూరు కాని పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. దీంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి తప్పు చేశామని ప్రజల్లో చర్చ జరుగుతోందని వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేసి ప్రతి సామాజిక వర్గానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు ప్రారంభించిన "నమస్తే ఎమ్మిగనూరు -- ప్రజా సమస్యలపై పోరు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళు ్తుండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల్లో స్పష్టమైన ఆందోళన కనిపిస్తోందని పేర్కొన్నారు. మహిళలు, యువత, రైతులు, విద్యార్థుల్లో చైతన్యం పెరుగుతుందనే భయంతోనే వైఎస్ఆర్‌సీపీ నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ రియాజ్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వెంకటాపురం రాజు, మాజీ స్టోర్ చైర్మన్ షాబ్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ షాబుద్దీన్, వైఎస్ ఆర్‌సీపీ పట్టణ సీనియర్ నాయకుడు కె.ఆర్. నటరాజ్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు డిష్ కేశవరెడ్డి, వడ్డే వీరేష్, బంగి శ్రీరామ్, రాళ్లదొడ్డి చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలే విజయానికి సోపానం

## - మేడిపల్లి పాఠశాల విద్యార్థు ల ఘనత...- కీర్తి శిఖరాలను అధిరోహిస్తు న్న విద్యార్థులు...

**మేడిపల్లి /జులై 17 /వన్ నేషన్ :** మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లు తమ అద్భుతమైన ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ పాఠశాల విద్యార్థిని ఎం. చందన పాఠశాల ప్రథమ ర్యాంకర్ గా నిలవడమే కాకుండా, ప్రతిష్ఠాత్మకమైన ఐఐఐ టీ బాసరలో సీటు సాధించి, తన పాఠశాలకే కాకుండా తన తల్లిదండ్రులకు గొప్ప పేరు తెచ్చిపెట్టింది. అలాగే, ఆయేషా సిద్దిఖ్ పాఠశాల ద్వితీయ ర్యాంకర్గా నిలిచి తన సత్తాను




చాటింది. విద్యార్థుల ఈ గొప్ప విజయాన్ని చూసి మురిసి పోయిన పాఠశాల పదవీ విరమణ పొందిన ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస రావు , విద్యార్థుల పట్ల తనకున్న అమితమైన ప్రేమతో, విద్య పట్ల ఉన్న గౌరవంతో వారి ని ఘనంగా సన్మానించారు. వారికి నగదు బహుమ తులు మరియు పుస్తకాలను అందజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆశీర్వ దించారు.ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎల్. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, "విద్యార్థుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లో కూడా పోటీతత్వం, ఆత్మవిశ్వాసం



పెరుగుతాయి," అని పేర్కొ న్నారు. శ్రీనివాసరావు చొరవను ఆయన మన స్ఫూర్తిగా అభినందించారు. చందన, ఆయేషా సాధిం చిన ఈ విజయం ఒక్క రోజులో వచ్చింది కాదు. క్రమ శిక్షణతో కూడిన పట్టు దల, లక్ష్యంపై స్పష్టత ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి కూడా అద్భు తాలు సృష్టించగలరని వీరు నిరూపించారు. మీ లక్ష్యాల ను నిర్దేశించుకోండి, కష్టప డండి. విజయం మీ వెంటే ఉంటుందని ప్రధానో పాధ్యా యులు విద్యార్థులను ఉద్దేశించి పిలుపు నిచ్చారు

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## ఎస్ఐఆర్ ప్రత్యేక ప్రచార రథాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ /జూలై 17 /వన్ నేషన్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అస్త్రం. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేలా, ఓటరు జాబితా ను మరింత పటిష్టంగా రూపొందించేలా చర్లపల్లి డివిజన్‌లో 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్ర మాన్ని ముమ్మరం చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండాల శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించా రు.ఈ సందర్భంగాఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ, "ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో సరిచూసు కోవడం ప్రతి పౌరుడి బాధ్య త. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే, కొత్తగా పేరు నమోదు చేసు కోవాలన్నా, చిరునామా మార్పులు, తప్పుల సవర ణలు లేదా జాబితా నుండి అనర్హుల తొలగింపు వంటి సేవలను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపే పూర్తి చేసుకోవాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.



ఎన్నికల సంఘం మార్గదర్శ కాలపై ప్రజలకున్న సందేహా లను నివృత్తి చేసి, వారిలో పూర్తి అవగాహన కల్పించడ మే ఈ ప్రచార రథం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ రథం క్షేత్రస్థాయి లో ప్రతి ఇంటికి చేరుకుని, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రజల ను చైతన్యవంతులను చేస్తుందని ఆయన వివరిం చారు. ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రజలు ఏమాత్రం అలసత్వం వహిం చవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ నాయ కులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజ లు ఉత్సాహంగా పాల్గొన్నా రు.

# ఘట్‌కేసర్‌లో నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### 'అందెశ్రీ స్మృతి వనం'కు శంకుస్థాపన

**ఘట్‌కేసర్ / జూలై 17 /వన్ నేషన్ :** తెలంగాణ రాష్ట్ర కవి, గేయ రచయిత అందెశ్రీ జయంతి వేడుకల్లో భాగంగా, శనివా రం ఉదయం 10:00 గంటల కు ముఖ్యమంత్రి అనుము ల రేవంత్ రెడ్డి ఘట్‌కేసర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రూ. 3.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిం చనున్న ప్రతిష్టాత్మక 'అందెశ్రీ స్మృతి వనం'కు ముఖ్య మం త్రి శంకుస్థాపన చేయనున్నా రు.శుక్రవారం స్మృతి వనం వద్ద ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మేడ్చ ల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రె స్ కమిటీ (డీసీసీ) అధ్యక్షు లు తోటకూర వజ్రేష్ యాద వ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి వివరాలను వెల్ల డించారు.తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య వికా సానికి విశేష సేవలందించిన అందెశ్రీ జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ స్మృతి వనాన్ని నిర్మిస్తోం ది. అందెశ్రీ సాహిత్య వారస త్వాన్ని భావితరాలకు అం దించడంతో పాటు, తెలంగా ణ ఆత్మగౌరవం,భాషా వైభ వం మరియు సాంస్కృతిక సంపదను ప్రతిబింబించేలా దీనిని రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సాహిత్య,





సాంస్కృతిక రంగాలకు సంబంధించిన చారిత్రక విశేషాలను భద్ర పరిచే కీలక కేంద్రంగా ఇది నిలవనుంది.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జరగ నున్న ఈ కార్యక్రమంలో మంత్రులు,ప్రజా ప్రతినిధు లు,ఉన్నతాధికారులు, కవు లు, సాహితీవేత్తలు మరి యు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కార్యదర్శి ముత్యాల్ యాదవ్, స్థానిక డివిజన్ల అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, సామల అమ ర్, కర్రే రాజేష్, పోగుల దిలీ ప్ రెడ్డి, గడ్డన్నారం ఫ్రూట్స్ మార్కెట్ డైరెక్టర్ మచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు తదితరు లు పాల్గొన్నారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మహేందర్ యాదవ్

# ఘనంగా సన్మానించిన సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ /జూలై 18 /వన్ నేషన్ :** మేడ్చల్ రూరల్ జిల్లా భార తీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా జిల్లా అధ్య క్షుడిగా నియమితులైన మహేందర్ యాదవ్‌ను, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన కు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్ష లు తెలియజేశారు.ఈ సంద ర్భంగా సుదర్శన్ రెడ్డిమాట్లా డుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను మహేందర్ యాదవ్ సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తం గా ఓబీసీ వర్గాల రాజకీయ, సామాజిక సాధికారతకు బీజేపీ కట్టుబడి ఉందని, మహేందర్ యాదవ్ నాయ కత్వంలో జిల్లాలో ఓబీసీ మోర్చా మరింత చురుకుగా పనిచేస్తూ, పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేస్తుందని ఆయన అన్నా రు.తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపిన నూత న అధ్యక్షుడు మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వా సాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు రానున్న రోజుల్లో పార్టీ విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమల్, జోగారావు, పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా, సన్నీ, లిఖిత యాదవ్, యాదగిరి, వివిధ స్థాయిల్లో ని పార్టీ నాయకులు, ఓబీసీ మోర్చా కార్యకర్తలు మరి యు స్థానిక ప్రముఖులు పాల్గొని మహేందర్ యాద వ్‌ను అభినందించారు.



## నీట్ యూజీ 2026లో ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (AESL)

# హైదరాబాద్‌కు చెందిన 14 మంది విద్యార్థులు అగ్ర ర్యాంకులు

**హైదరాబాద్, జులై 17 (వన్‌నేషన్):** పరీక్షల సన్నద్ధత సేవల్లో జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (AESL),హైదరాబాద్‌లోని తమ క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్‌కు చెందిన 14 మంది విద్యార్థులు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ యూజీ) 2026లో అగ్ర ర్యాంకులు సాధించారని సగర్వంగా ప్రకటించింది. ఆకాష్ అందించిన అకడమిక్ మెంటార్‌షిప్ మరియు క్రమబద్ధమైన అభ్యాస పర్యావరణ వ్యవస్థ మద్దతుతో విద్యార్థులు కనబరిచిన నిరంతర కృషి, పట్టుదల మరియు క్రమశిక్షణతో కూడిన సన్నద్ధత ఈ అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనం. ఈ జాబితాలో మయూక్ జైసింహ ఆల్ ఇండియా ర్యాంక్ (AIR 42)తో అగ్రస్థానంలో నిలిచాడు. ఇతర అగ్ర ప్రతిభావంతులలో దేవేష్ శ్రీగోపాల్ అగర్వాల్ (AIR 123); ధీమన్ కృష్ణ (AIR 231); నివృత్త్ తడూరి (AIR 729); ఆన్య బన్సల్ (AIR 960) తదితరులు ఉన్నారు. నీట్ యూజీ 2026లో అద్భుతమైన ప్రదర్శన కనబరచడం ద్వారా, వైద్య ప్రవేశ పరీక్షల సన్నద్ధత కోసం భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన సంస్థగా ఏఈఎస్ఎల్ మరోసారి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ సంవత్సరం, ఆకాష్ విద్యార్థులు దేశవ్యాప్తంగా టాప్ 10లో నలుగురు, టాప్ 50లో 18 మంది, మరియు టాప్ 100లో 41 మంది విద్యార్థులు స్థానం సంపాదించి, ప్రతిష్టాత్మకమైన అగ్ర ర్యాంకులను కైవసం చేసుకున్నారు.




"అగ్ర ర్యాంకులు సాధించడం ఒక కల నిజమైనట్లు ఉంది. మమ్మల్ని ఎల్లప్పుడూ నమ్మిన మా తల్లిదండ్రులకు, నిరంతరం మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం అందించిన ఆకాష్‌లోని మా ఉపాధ్యాయులకు మేము హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ అర్హమైన విజయానికి వారికి మరియు వారి కుటుంబానికి మేము అభినందనలు తెలియజేస్తున్నాము మరియు వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలుపుతున్నాము." AESL యొక్క సమీకృత అభ్యాస వ్యవస్థ, నీట్ (NEET) వంటి అత్యంత పోటీ పరీక్షలలో విద్యార్థులు రాణించడానికి నిపుణులైన అధ్యాపకులు, శాస్త్రీయంగా రూపొందించిన స్టడీ మెటీరియల్, టెక్నాలజీ ఆధారిత అభ్యాసం, క్రమమైన అసెస్‌మెంట్లు, AI-ఆధారిత పనితీరు విశ్లేషణలు మరియు వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని మిళితం చేస్తుంది. AESL తన విస్తృతమైన కేంద్రాల నెట్‌వర్క్ మరియు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఆశావంతులకు మార్గదర్శకత్వం వహిస్తూ, స్ఫూర్తినిస్తూనే ఉంది.

## హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా

# తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో నూతన శకానికి నాంది

**హైదరాబాద్, జులై 17 (వన్‌నేషన్):** 70 ఏళ్ళ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ – ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో దేవాదాయ శాఖలో ఉద్యోగుల నియామకం. పురోహితులు, పరిచారకులు, వేదపండితులు, పురోహితులు (వాహన పూజ), అసిస్టెంట్ కుక్ లు, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాల్లో మొత్తం 191 మందికి నియామక ఉత్తర్వులు. పలువురు ఉద్యోగులకు స్వయంగా నియామక పత్రాలు అందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు మంత్రి కొండా సురేఖ. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ నియామకాలు నిదర్శనమన్న మంత్రి సురేఖ. నిరంతరం దేవుని సేవలో తరించే ఉద్యోగులకు 'అర్చకులు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్' ద్వారా ప్రయోజనాలను భారీగా పెంచి అందిస్తున్నామని తెలిపిన మంత్రి. దేవాదాయ శాఖ చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమాలు తన హయాంలో జరగటం దైవానుగ్రహమన్న మంత్రి. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి తన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (ా×ూా) డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే రోజులు గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదే స్థాయిలో నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే ఏళ్ళుగా పెండింగ్ లో వున్న గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోల ప్రమోషన్స్ చేపట్టామని, త్వరలో గ్రేడ్ 3 ఈవోల ప్రమోషన్ ను చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు.